## బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి



బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే గోషామహల్ నియోజకవర్గం గ్రేటర్‌లోనే అభివృద్ధిలో నంబర్ వన్ నియోజకవర్గంగా రూపొందుతుందని బేగంబజార్ డివిజన్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పూజావ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. జుమ్మేరాత్ బజార్, జగన్నాథ్‌మఠ్, చుడిబజార్, గౌలివాడ, జిన్సీచౌరాహి వరకు ఆమె తల్లి ఉమాదేవీ వ్యాస్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం పూజా వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. తన తండ్రి బీఆర్‌ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్ 25 ఏండ్లకు పైగా నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. **- అబిడ్స్, నవంబర్ 18**



ఓట్లు వేయాలని కోరుతున్న నాంపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బహదూర్‌పుర బీఆర్‌ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్‌అలీ



కారుకు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నాంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ కుమార్తె ప్రియాంక గౌడ్



ఉప్పుగూడలో కరపత్రం అందజేస్తున్న చాంద్రాయణగుట్ట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి, ఆయన సతీమణి శోభారెడ్డి

## నందు బిలాల్‌ను గెలిపిస్తే గోషామహల్‌ను దత్తత తీసుకుంటా..

అబిడ్స్, సుల్తాన్‌బజార్, నవంబర్ 18 : గోషామహల్ నియోజకవర్గంలో మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నిర్వహించిన రోడ్ షోకు విశేష స్పందన లభించింది. భారీ ఎత్తున ప్రజలు తరలి రావడంతో రోడ్‌షో విజయవంతమైంది. నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ తరపున మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షో బేగంబజార్ చత్రి చౌరస్తాలో ప్రజలనుద్దేశించి మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్న సమయంలో ప్రజలు హర్షధ్వానాలు చేశారు. గోషామహల్ నుంచి నందుభాయిని గెలిపిస్తే గోషామహల్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని మీ ఎమ్మెల్యేగా పని చేయడంతో పాటు అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తానని ప్రకటించడంతో ప్రజలు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు అభివాదం చేయడానికి పోటీ పడ్డారు. రోడ్‌షో విజయవంతం కావడంతో నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది.

### భారీగా తరలి వచ్చిన ప్రజలు..

గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ తరపున మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నిర్వహించిన రోడ్‌షోకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. బేగంబజార్ చత్రి చౌరస్తా పరిసర ప్రాంతాలు గులాబీమయమయ్యాయి. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఇక్కడ నివసిస్తున్న వారికి పూర్తి భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చి గ్యాస్ సిలిండర్‌ను 400 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందని, 18 ఏండ్లు దాటిన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం పేరిట నెల నెలా 3000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, తెల్ల రేషన్‌కారు ఉన్న వారికి దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ పథకాలను తీసుకు వస్తారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అశేష జనవాహిని నడుమ రోడ్‌షోలో మాట్లాడుతున్న ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు



రోడ్ షో సందర్భంగా మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



రోడ్‌షోలో మాట్లాడుతున్న రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, చిత్రంలో పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్

### నందు బిలాల్‌ను గెలిపించండి..

గోషామహల్ నుంచి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని తాను దత్తత తీసుకుంటానని, ఇక్కడ ఎమ్మెల్యే లాగా పని చేసి అభివృద్ధి పనుల కోసం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తానని మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడి వ్యాపారులు దసరా, దీపావళి పండుగల సందర్భంగా 24 గంటల పాటు వ్యాపారం చేసేందుకు అనుమతి ఇస్తామని చెప్పడంతో వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు.



ఓటర్లకు కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న యాకుత్‌పుర బీఆర్‌ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

## నాంపల్లి కోర్టులను సందర్శించిన జస్టిస్ శ్యామ్



హైకోర్టు పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ శ్యామ్ కోషే శనివారం నాంపల్లి కోర్టులను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల వందన సమర్పణ కార్యక్రమంలో జస్టిస్ హాజరయ్యారు. నాంపల్లి కోర్టుల జిల్లా జడ్జిలు ప్రేమావతి, రమాకాంత్ రావు, సీబీఐ ప్రిన్సిపాల్ జడ్జి రమేశ్ బాబు జస్టిస్‌కు పుష్పగుచ్ఛాల్ని అందించి స్వాగతం పలికారు. అనంతరం, జిల్లా కోర్టులకు చెందిన రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను సంబంధిత జడ్జీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మూడేండ్లకోసారి జిల్లా కోర్టుల రికార్డుల పరిశీలించేందుకు హైకోర్టు జస్టిస్‌లు హాజరుకావడం ఆనవాయితీగా వస్తున్నది. కరోన నేపథ్యంలో ఈ రికార్డుల పరిశీలనకు ఆటంకం ఏర్పడింది. వారం రోజులుగా జిల్లా కోర్టులకు చెందిన ఫైళ్లు, కేసుల రికార్డులు, కేసుల తొలగింపు, పెండింగ్‌లకు సంబంధించిన వివరాలన్నింటిని క్షుణ్ణంగా రిపోర్టులను రూపొందించారు. తిరుగు ప్రయాణంలో సైతం జస్టిస్‌కు పోలీసుల వందన స్వీకారం, కార్యక్రమం విజయవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. **- నాంపల్లి కోర్టులు, నవంబర్ 18(నమస్తే తెలంగాణ)**